కొండ భాష

జానపద కథలు

# బంగారు చేప-గంధర్వ కన్య



డా॥ ఎం. హరికిషన్

కొండభాష జానపద కథలు

# బంగారు చేప - గంధర్వ కన్య

డా॥ ఎం. హరికిషన్

94410 32212

కర్నూలు బుక్ ట్రస్ట్

జనవిజ్ఞాన వేదిక

కొండభాష జానపద కథలు : బంగారు చేప - గంధర్వ కన్య

రచయిత : డా॥ ఎం. హరికిషన్, సెల్: 94410 32212

లోపలి చిత్రాలు : లక్ష్మణ్, సెల్: 99663 68713

కవర్ పేజీ : ఎస్. సత్యం, సెల్: 99633 23633

ముద్రణ కాలం:

ప్రతుల సంఖ్య:

ప్రచురణ, ప్రతులకు

**జనవిజ్ఞాన వేదిక**

జి. మాల్యాద్రి, కన్వీనర్, ప్రచురణల విభాగం

ప్లాట్ నెం. 162, విజయలక్ష్మి నగర్,

నెల్లూరు - 524 004. సెల్ : 94405 03061

**కర్నూలు బుక్ ట్రస్ట్**

డా॥ ఎం. హరికిషన్

45/205-1, లేబర్ కాలనీ చర్చ్ ఎదురుగా

టీచర్స్ కాలనీ, కర్నూలు. సెల్ : 94410 32212

**ముద్రణ**

చరిత ఇంప్రెషన్స్, ఫోన్ : 040-2767 8411

**డిటిపి, డిజైనింగ్**

టి. సాయిబాబ, కర్నూలు. సెల్ : 95026 84595

వెల:50/-

# ముందుగా ఒక్కమాట

ఇవి కొండభాష జానపద కథలు. ఇది లిపిలేని భాష. విశాఖపట్టణం జిల్లా పాడేరు ప్రాంతంలోని గిరిజనులలో ఈ భాష వ్యాప్తిలో వుంది.

సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్ వారు గిరిజనులలో వున్న బాలల జానపద కథలను సేకరించి, పుస్తకాలుగా ప్రచురించాలని ఒక ప్రయత్నం చేశారు. అందులో భాగంగా వాటిని ఎడిట్ చేసే కమిటీలో నన్నూ ఒక సభ్యునిగా నియమించారు. ఆ సమయంలో నేను ఈ కథలు అనువదించి చెబుతుంటే వినడం జరిగింది. కొండభాషతోనూ, వారి సంస్కృతితోనూ నాకు ఎటువంటి పరిచయమూ లేదు. కాకపోతే ఈ కథావస్తువులు ఆకర్షించాయి. అందుకే వాటిలోని ఇతివృత్తాన్ని మాత్రం తీసుకొని నాదయిన పద్ధతిలో పిల్లలకు నచ్చే విధంగా చిన్న చిన్న మార్పులు, చేర్పులతో మన చిన్నారుల కోసం అందిస్తున్నాను.


నన్ను స్టేట్ టీంలో సభ్యునిగా నియమించిన **శ్రీ ఉపేంద్రారెడ్డి, శ్రీ వినాయక్** గార్లకు.....

ఈ కథలను తెలుగులోకి అనువదించి చెప్పిన **జె. అప్పన్నదొర** గారికి...

నేను చేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తూ, నాలో నిరంతరం ఉత్సాహాన్ని నింపుతున్న **జన విజ్ఞాన వేదిక, నెల్లూరు** ప్రచురణల విభాగంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

# విషయసూచిక


1. వురుకో వురుకు : 5

2. తిండిపోతు దయ్యం : 11

3. పిల్లాపోయి కుక్కా వచ్చు ఎట్లెట్ల... : 17

4. సోమరి పెండ్లాం : 24

5. బంకా.... మజాకా.... : 28

6. మరీ అంత ఆశ అయితే ఎట్లా చెప్పు : 32

7. బంగారు చేప - గంధర్వ కన్య : 37

# వురుకో వురుకు

**ఒ**కూర్లో ఒక పిల్లోడు వుండేటోడు. ఆ పిల్లోడు ఒకసారి రొట్టె చేసుకుందామని పొయ్యంటించి పెన్నం పెట్టినాడు. అంతలో వాని స్నేహితుడు ఒకడు వురుక్కుంటా అక్కడికి వచ్చినాడు.

"రేయ్... ఊర్లోకి కోతులాడించేటోడు వచ్చినాడు. ఆట భలే తమాషాగా వుంటాదంట. వూరోళ్ళందరూ వురుకుతావున్నారు. దా పోదాం" అన్నాడు. ఎక్కడ ఆట మొదలవుతాదో ఏమో అనే తొందరలో వాడు "సరే... పా... పోదాం" అంటూ బెరబెరా తలుపుకు తాళమేసి



వానెంట వురికినాడు. కానీ ఆ తొందరలో పొయ్యిమీద పెన్నం పెట్టిన సంగతే మరిచిపోయినాడు.

దాంతో... పెన్నం కాలీ... కాలీ... బాగా ఎర్రగా అయిపోయింది. దాంతో... ఆపెన్నానికి పిల్లోని మీద చానా కోపమొచ్చేసింది. "అరెరే... ఏదో పావుగంటనో... అరగంటనో అంటే తట్టుకోవచ్చుగానీ... ఇట్లా గంటలు



గంటలు పెడ్తే ఏమయిపోవాల... రానీ... ఇలాగే వేడివేడిగా ఎగిరి వాని మూతిమీద ఒక్కవాత పెడితే గాని తిక్క కుదరదు” అని కోపంగా ఎదురు చూడసాగింది.

ఇదేమీ తెలీని ఆ పిల్లోడు కోతులాట మొత్తం చూసి ఇంటికి పోయినాడు. తాళం తీసి లోపలికి అడుగు పెట్టడం ఆలస్యం.... పెన్నం పొయ్యిమీది నుంచి ఎగిరి వాని ముందుకు ఒక్క దుంకు దుంకి “ఏంరా... నన్ను భగభగమండే పొయ్యిమీద పెట్టి, నువ్వు హాయిగా బైట తిరిగొస్తావా... వుండు నీ పని చెబుతా” అంటూ మీదికొచ్చింది. ఎర్రగా సలసలా కాగిపోతావున్న దాన్ని చూడగానే ఆ పిల్లోడు అదిరిపోయినాడు. “అమ్మో... ఇదిగాని మీదపడిందంటే ఇంకేమన్నా వుందా... ఎక్కడికక్కడ తోలు లేసి వస్తాది” అనుకొని వెనక్కి తిరిగి చూడకుంగా పారిపోసాగినాడు. కానీ పెన్నం వాన్ని వదులుతేనా.. కుడికి పోతే కుడికి... ఎడమకి పోతే ఎడమకి.. ఎట్లురికితే అట్లురుకుతా వాని వెంటపడింది.

ఆ పిల్లోడు వురుక్కుంటా... వురుక్కుంటా... పక్కనే వున్న అడవిలోనికి పోయినాడు. అక్కడ ఒకచోట ఒక ఏనుగు కనబడింది. పిల్లోడు వురుక్కుంటా దాని దగ్గరికి పోయి “ఏనుగు మామా... ఏనుగు మామా...

పెన్నం వెంటబడి తరుముతావుంది. కొంచం కాపాడవా” అనడిగినాడు. దానికా ఏనుగు “ఏందీ... పెన్నం తరుముతా వుందా... రా... వచ్చి నా వెనుక నిలబడు. అది రాగానే తొండంతో పట్టుకోని గిరగిరగిర తిప్పి విసిరి కొడితే అడవిదాటి బైట పడతాది” అనింది. పిల్లోడు సంబరంగా ఏనుగు వెనక నిలబన్నాడు.

అంతలో పెన్నం అక్కడకు వచ్చింది. అడ్డంగా నిలబన్న ఏనుగును చూసి కోపంగా, “ఏంరా... ఏం... పెద్ద మొనగాని లెక్క అట్లా అడ్డంగా నిలబన్నావు. చూస్తా వున్నావు గదా... సలసలసల ఎర్రగా ఎట్లా మండిపోతావున్నానో... మరియాదగా పక్కకు జరుగుతావా... లేక ఎగిరి తొండం మీద సుర్రుమని ఒక్కవాత పెట్టమంటావా” అనింది. భగభగభగ మండిపోతావున్న దాన్ని చూడగానే ఏనుగు అదిరిపడింది. “అమ్మో... పెన్నం అంటే ఏదో వుత్త పెన్నం అనుకున్నాగానీ... ఇట్లాంటి పెన్నం అనుకోలేదు” అంటూ పిల్లోని వైపు తిరిగి “నిన్ను కాపాడ్డం నావల్లకాదు గానీ ఇంకెవరినయినా చూసుకో” అంటూ అడ్డం జరిగింది.





అంతే... ఆ పిల్లోడు అదిరిపడి మళ్ళా వురకడం మొదలు పెట్టినాడు. అట్లా వురుకుతా... వురుకుతా.... వుంటే ఒకచోట ఒక సింహం కనబడింది. పిల్లోడు దాని దగ్గరకు పోయి "సింహం మామా... సింహం మామా... పెన్నం వెంటబడి తరుముతా వుంది. కొంచం కాపాడవా" అనడిగినాడు. దానికా సింహం "ఏందీ పెన్నం తురుముతా వుందా... రా... వచ్చి నా వెనుక నిలబడు. అది రాగానే పంజాతో ఒక్కటిస్తా... పచ్చడి పచ్చడి ఐపోతాది" అనింది. పిల్లోడు సంబరంగా సింహం వెనుక నిలబన్నాడు.

అంతలో పెన్నం అక్కడకు వచ్చింది. అడ్డంగా నిలబన్న సింహాన్ని చూసి కోపంగా "ఏంరా... పెద్ద మొనగానిలెక్క అట్లా అడ్డం నిలబన్నావు. చూస్తా వున్నావు గదా... సలసలసల ఎర్రగా ఎట్లా మండిపోతా వున్నానో... ఎగిరి జూలు మీద పన్నాననుకో.. బొచ్చంతా కాలి బోడిగుండయి పోతాది. మరియాదగా పక్కకి జరుగుతావా... లేదా.." అని బెదిరిచ్చింది. భగభగభగ మండిపోతావున్న దాన్ని చూడగానే సింహం అదిరిపడింది. "అమ్మో... పెన్నం అంటే ఏదో వుత్త పెన్నం అనుకున్నాగానీ... ఇట్లా వుంటుందని అనుకోలేదు" అంటూ పిల్లోని వైపు తిరిగి "నిన్ను కాపాడ్డం నావల్ల కాదు గానీ ఇంకెవరినయినా చూసుకో" అంటూ అడ్డం జరిగింది.

దాంతో... ఆ పిల్లోడు అదిరిపడి మళ్ళా వురకడం మొదలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=400**